విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 15 నవంబరు 2025 8 పేజీలు

'మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని' ప్రక్రియను వేగవంతం చేయాలి

చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి సూచనలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా 2002, 2025 ఓటర్ల జాబితాల్లో నమోదైన ఓటర్లకు వారి సంతానాన్ని అనుసంధానించే 'మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని' ప్రక్రియను వేగవంతం చేయాలని చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. విజయవాడలోని సిఈఓ కార్యాల యం నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో

2 లో

కవులు, రచయితలు పాలకుల పంచన కాకుండా..

ప్రజల పక్షాన నిలబడాలి

- అభివృద్ధి ఏమోగానీ మనుషుల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి
- మతం రాజకీయాల చుట్టూ తిరుగుతూ ఉండడం బాధాకరం
- అందెశ్రీ సంస్మరణ సభలో వక్తల అభిప్రాయం

వార్త మెయిన్ పేజీలో

దేశం మొత్తం మతం రాజకీయాల చుట్టూ తిరుగుతూ ఉండడం బాధాకరమని రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి ఏమో గాని మనుషుల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయని సాహితీవేత్త శాఖ నాగరాజు సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సిపి మురళి అభ్యుదయ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు పి గురవయ్య లు అభిప్రాయపడ్డారు శుక్రవారం సిపిఐ కార్యాలయం ఆవరణంలో ప్రజాకవి వాగ్గేయకారులు అందెశ్రీ గారి సంస్కరణ సభ చిన్నం పెంచలయ్య అధ్యక్షతన జరిగింది.

పరకామణి చోరీ కేసులో..

టీటీడీ మాజీ ఏవీఎస్వో అనుమానాస్పద మృతి

- ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన టీటీడీ పరకామణి చోరీ కేసులో కీలకంగా ఉన్న టీటీడీ మాజీ
- ఏవీఎస్వో, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ అనుమానాస్పద మరణం కలకలం రేపుతోంది

అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి దగ్గర రైల్వేట్రాక్‌పై మృతదేహం కనిపించింది. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్యా? హత్యా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. సీఐడీ అధికారులు పరకామణి చోరీ కేసులో ఈ నెల 6న సతీష్‌కుమార్‌ను ప్రశ్నించారు.

వార్త మెయిన్ పేజీలో

బలపడుతున్న భారత్-జపాన్ పారిశ్రామిక బంధం

- సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ శ్రీసిటీ ఎండీ

విశాలాంధ్ర-సత్యవేడు: భారతదేశ ఆర్థికాభివృద్ధిలో జపాన్ సంస్థల పెట్టుబడులు విస్తరిస్తూ భారత్-జపాన్ పారిశ్రామిక బంధం మరింత బలపడుతోందని, ఇందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో 'భారత్-జపాన్ భాగస్వామ్యం' సెషన్‌లో ఆయన ప్యానెలిస్ట్‌గా పాల్గొన్నారు. జెసిసిఐసి చెన్నై ప్రెసిడెంట్ అకిరా హాంజావా, జెట్రో చెన్నై డైరెక్టర్ జనరల్ కౌరు షిరయిషి, ఇతర ప్యానెలిస్ట్‌లుగా పాల్గొనగా, సిఐఐ జాతీయ కమిటీ చైర్మన్ మరియు రాక్‌వెల్ ఆటోమేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాహ్నీ సెషన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేయగా, భారత్ లోని జపాన్ రాయబారి హనరబుల్ ఓనో కేయిచి ప్రత్యేక ప్రసంగం చేశారు. డా. సన్నారెడ్డి మాట్లాడుతూ జపాన్ పెట్టుబడిదారుల అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిందంటూ, శ్రీసిటీ భారతదేశంలో రెండో అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా ఎదిగిందన్నారు. 300 ఎకరాల్లో ఏర్పాటు చేసిన జపాన్ ఎన్‌క్లేవ్‌లో 35 కు పైగా

2 లో

నేరాలు నియంత్రణలో..

కమాండ్ కంట్రోల్ సెంటర్ ది కీలక పాత్ర

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర- చిత్తూరు: ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ది కీలకపాత్రని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. చిత్తూరులో అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో ఏర్పాటుచేసిన ఈ సెంటర్ ను జిల్లా ఎస్పీ శుక్రవారం సందర్శించారు.

2 లో

'మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని' ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) అన్ని జిల్లాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలు పాల్గొనగా, తిరుపతి నుండి ఈఆర్ఓ/మున్సిపల్ కమీషనర్, జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ.. 2002 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను 2025 నాటికి 35 ఏళ్లు పైబడిన ప్రస్తుత ఓటర్లతో వెరిఫై చేసి, గుర్తించబడిన వారి పిల్లలు, మనవళ్లు/మనవరాళ్లు ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఉంటే వారిని కుటుంబంగా అనుసం ధానించే విధానం పై బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడిందని వివరించారు. తరువాత 167 తిరుపతి నియోజకవర్గ ఈఆర్వో, మున్సిపల్ కమీషనర్ జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య బిఎల్ఓలు, సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓలు రాబోయే నాలుగు రోజుల్లో ఇంటింటా తిరిగి 'ప్రోజెని మ్యాపింగ్'ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎలెక్షన్ డీటీ సుధాకర్ నాయక్, ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు, డేటా ఆపరేటర్లు జ్ఞాన, జస్వంత్ పాల్గొన్నారు.

భారత్-జపాన్ పారిశ్రామిక బంధం

(మొదటి పేజీ తరువాయి) కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. తద్వారా 20,000 కోట్లకు పైగా పెట్టుబడులు, 20,000కు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయని వెల్లడించారు.అలాగే శ్రీసిటీలోని జపాన్-ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ (జేఎల్ఎం) నైపుణ్య కేంద్రం శిక్షణ ద్వారా స్థానిక యువతను జపనీస్ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేస్తోందని చెప్పారు. సదస్సులో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రదర్శించే ఆకర్షణీయ డిజిటల్ ప్రదర్శనలు,3డి మోడళ్లతో పలువురి దృష్టిని ఆకర్షించింది. ఎఫ్ఎంసిజి వస్తువులు ,వివిధ ఎయిర్ కండిషనర్ బ్రాండ్లు, ఆటోమొబైల్ భాగాలు, వీల్‌చైర్లు,ఇసుజు వాహనాలతో సహా "మేడ్ శ్రీసిటీ" ఉత్పత్తుల ప్రదర్శన ప్రతినిధులను ఆకర్షించింది. దీనిని సందర్శించిన దౌత్యవేత్తలు, మంత్రులు, పరిశ్రమల ప్రతినిధులుశ్రీసిటీవిలక్షణమైనసమగ్రఅభివృద్ధినమూనానుప్రశంసించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి) సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నియంత్రణ వ్యవస్థ, ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ, అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజం వంటి అంశాలను పరిశీలించారు. సెంటర్ నెట్‌వర్క్‌కు అనుసంధానించబడిన నగరంలోని ముఖ్య కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను లైవ్‌గా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలు బాలికల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్‌లో అత్యవసర సమయంలో ఎస్ ఓ ఎస్ సంకేతం ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే కంట్రోల్ సెంటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శక్తి యాప్‌లో అందించే సంకేతం, మహిళలు బాలికలకు రక్షణ కవచంగా పరిగణించవచ్చు. సంకేతం అందగానే, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం చేరి, మహిళలు లేదా బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.డయల్ 112 విభాగాన్ని పరిశీలించిన ఆయన ఇది ప్రజలకు అత్యవసర పోలీసు, వైద్య, అగ్నిమాపక సేవలను అందించే అత్యంత కీలకమైన నంబర్ అని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది, డయల్ 112 సిబ్బంది, గస్తీ వాహన సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాల్ కూడా ఒక ప్రాణాంతక పరిస్థితిని సూచించవచ్చని చెప్పారు. అందుకే, కాల్ వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించడం అత్యంత అవసరం. స్పందన సమయాన్ని తగ్గించి, బాధితులకు తక్షణ సహాయం అందించడం, నేరాలను అరికట్టడం, ప్రజలలో భద్రత పట్ల నమ్మకం పెంచడం అనేది ముఖ్యమైన లక్ష్యం. ప్రతి క్షణం విలువైనదిగా భావించి, 112 కాల్‌లకు సరైన సమాధానం ఇవ్వడం, పెట్రోలింగ్ వాహనాలు వేగంగా సంఘటన స్థలానికి చేరుకోవడం, పోలీసుల బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ సేవా కార్యక్రమంలో 250 మందికి

నాణ్యమైన పోలో డిజిటల్ దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు : సమాజ సేవ అనే మహోన్నత మార్గంలో అంకిత భావంతో ముందుకు సాగుతున్న సాహసి సమర్థ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, శుక్రవారం పలమనేరు రూరల్ మండలం కాలువపల్లి గ్రామంలో గిరిజన మహిళలు మరియు వృద్ధుల కోసం విశేష సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భయ్యప్పగారిపల్లి పంచాయతీకిచెందిన 6 గ్రామాలనుంచి దాదాపు 250 మంది గిరిజన మహిళలు మరియు వృద్ధులకు అధిక నాణ్యత గల "పోలో డిజిటల్ ప్రింటింగ్ దుప్పట్లు" ట్రస్ట్ సంస్థాపకుడు సామ్ కోటేశ్వర్ తో పాటు ట్రస్ట్ సభ్యులచేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం అదే మార్గమధ్యంలో, గుడియత్తం వైపు ప్రయాణిస్తున్నపెద్దిరెడ్డి సుధీర్ రెడ్డికూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి, 250 మంది ప్రజలకు అన్నదాన సేవలో పాల్గొని, తమ చేతుల మీదుగా భోజనం వడ్డించడం విశేషం.ఈ శీతాకాలంలో మన గిరిజన సోదర సోదరీమణులకు బ్లాంకెట్ రూపంలో వెచ్చదనం మాత్రమే కాదు,ప్రేమ, గౌరవం, ఆత్మీయతను పంచడం ఈ సేవా కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆర్థికంగా వెనుకబడిన గిరిజనులకు తోడ్పాటు అందించాలనే సేవా మనసుతో ముందుకు వచ్చిన స్థానిక యువత, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సామ్ కోటేశ్వర్ అత్రి, అందరినీ అభినందించారు.మంచి పనులు చేసి మంచిగా జీవిద్దాం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా యజ్ఞాల్లో భవిష్యత్తులో భాగస్వాములు కావాలని ట్రస్ట్ ఆశాభావం వ్యక్తం చేసింది. మా సంస్థకు మతం లేదు కులం లేదు ప్రాంతం లేదు.అభివృద్ధి కోసం, మానవతా సేవ కోసం మాత్రమే పనిచేస్తుంది అని సామ్ కోటేశ్వర్ అన్నారు

బాలల దినోత్సవం ఘనంగా నిర్వహణ నేటి బాలలే రేపటి పౌరులు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం నరహరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకు క్రమం తప్పని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, ఎందరో మహా నుభావులను ఈ నరహరి పేట ఉన్నత పాఠశాల తీర్చిదిద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ తరఫున పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గణపతి, హెడ్‌మాస్టర్ దుర్వాసులు, తెదేపా ఉపాధ్యక్షులు ధనసింగ్, పాఠశాల కమిటీ చైర్మన్ టీఆర్ డిల్లీబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 19 తేదీన జాబ్ మేళా: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో నవంబర్ నెల 19 వ తేదిన బుధవారం కార్వేటినగరం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును అని ప్రిన్సిపాల్ డా.యస్.విజయులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు..ఈ జాబ్ మేళా లో 11 కంపెనీలవారు పాల్గొంటు న్నారు అని తెలియజేశారు. కనీస విద్యార్హత - ఇంటర్, మరియు డిగ్రీ పాస్ /ఫె ఇ ల్ .18 "సం - నుండి 35 "సం వయస్సు మధ్య కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ అబ్దుల్ 8142509017 ను సంప్రదించాలని కోరారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం: డాక్టర్ సుధారాణి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట నలందనగర్ లోని శ్రీ సాయి సుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం గురించి పిల్లలకు వివరించారు. పిల్లలకు చాక్లెట్లు,మిఠాయిలు పంచి పెట్టారు.డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్య తోపాటు పిల్లలకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలియజే శారు.వ్యవస్థలో మార్పు తీసుకునే వచ్చేందుకు చదువు ఎంతగానో దోహదపడుతుందన్నారు. చదువు యొక్క గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం తల్లిదండ్రులపై అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలకు విద్య, ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, హెచ్.ఎం. వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, ఉపాధ్యాయులు శారద,రాధ, రేవతి, ఆశీఫా, భార్గవి,ఛాయా కుమారి,లక్ష్మి,భువనేశ్వరి, హారిక, లక్ష్మి రేఖ,శకుంతల, కళ్యాణి, ధనలక్ష్మి, నారాయణ మూర్తి, కిరణ్ కుమార్, మున్వర్ బాష,తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు - విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర -పాకాల : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని ఎన్‌విఎన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోహిణి తెలిపారు. స్థానిక పట్టణంలోని పాకాల శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎన్ వి ఎన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రోహిణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ చినిగిన చొక్కా నైనా తొడుక్కో ఒక పుస్తకం కొనుక్కో అని నానుడి ఉందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్నారు ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయానికి విచ్చేసి ప్రతిరోజు ఎవరైతే పుస్తకాలు చదువుతారో వాళ్లు మంచి విజ్ఞానవంతులు అవుతారన్నారు. గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయానికి ప్రతిరోజు రావాలని పుస్తకాలను విని యోగించు కోవాలన్నారు. ఎవరైనా పాత పుస్తకాలు తీసుకొని ఉంటే వాళ్లకు అపరాధ రుసుము లేకుండా తిరిగి ఇవ్వవచ్చు నన్నారు అందరూ కూడా గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాల యానికి గిఫ్ట్ బుక్స్ ఇవ్వదలచిన వారు ఇవ్వవచ్చు నన్నారు ఈ కార్యక్ర మంలో పాఠకులు విద్యార్థులు ,ఉపాధ్యాయులు , ప్రజలు పాల్గొన్నారు.

రైతులు పండించే పంటలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రైతులు తాము పండిస్తున్న పంటలను విధిగా ఈ పంట పోర్టల్ లో నమొదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో వారు మాట్లా డుతూ రైతులు తాము పండించే పంటలను ఈ పంట ఆన్లైన్ ద్వారా రైతు భరోసా కేంద్రం లో నమొదుచేసుకున్నటైతే దానిపై ఇన్సూరెన్స్ చేసి ఒకవేళ ఏదైనా అనివార్య కారణాల చేత పంట నష్టం వాటిల్లితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందిం చడం జరుగుతుంది. పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, సురేష్, శంకరప్ప, మరియు సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

టీటీడీకి భారీ విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : విజయవాడకు చెందిన మోనిష్ వెంకట సత్య ప్రకాష్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

వేద విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ



విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని ధర్మగిరిలో ఉన్న వేద విజ్ఞానం పీఠంలో వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి శుక్రవారం వస్త్రాలను పంపిణీ చేశారు.సంవత్సరానికోసారి వేద పాఠశాలలోని విద్యార్థులకు టీటీడీ వస్త్రాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా 4 పంచెలు, ఒక దుప్పటి చొప్పున 380 మంది విద్యార్థులకు అదనపు ఈవో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శివ సుబ్రహ్మణ్య అవధాని, వేద పండితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతన గదులు ప్రారంభం

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన నూతన గదులను సబ్ రిజిస్ట్రార్ రహంతుల్లా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం రాజన్న ఫౌండేషన్ సహకారంతో నూతన గదులు నిర్మించినట్లు తెలియజేశారు. ఇదివరకు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చే ప్రజలు ఎండలకు, వర్షాలతో బాగా ఇబ్బంది పడే వారని, ఇకపై ఆ సమస్య ఉండబోదన్నారు. నూతన గదులలో చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేక గదిని సైతం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజల సౌకర్యార్థం గదులను నిర్మించిన రాజన్న ఫౌండేషన్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడుకి,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వాణి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యా యులు దాసు పిల్లలకు వివిధ ఆటలు పోటీలు నిర్వహించి కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోఎాధ్యాయులు వాణి మాట్లాడుతూ పిల్లల మనసు కల్మషమెరుగనిదని, క్రమశిక్షణతో చదువుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, లక్ష్మయ్య, జగన్నాధం, మాధవీలత, సుజన, రమేష్, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదెండ్ల మురళి, వినోద్, రత్నకుమారి, హరిత, జ్యోతి, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- నేటి బాలులే రేపటి పౌరులు

విశాలాంధ్ర - పెద్దపంజాణి: మండలలోని మాదనపల్లి పంచాయతీ చీమన పల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలలో సర్పంచ్ నాగలక్ష్మి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పుష్పాంజలికటించారు సర్పంచ్ నాగలక్ష్మి రమేష్ మాట్లాడుతూ నెహ్రూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా పంచవర్ష ప్రణాళికలు మరియు పంచశీల సూత్రాలతో అభివృద్ధి పరంగా అనేక సేవలు అందించారని విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక నెహ్రూ కనిన కలలను సాకారము చేయుటకు విద్యార్థులందరూ కృషి చేయాలని తెలిపిరి. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అలాగే కరసనపల్లి పంచాయతీ కత్తార్లపల్లి గ్రామంలో ని పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా, తేజోవతి, మురళీధర్, లలిత లతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

విశాలాంధ్ర - పుత్తూరు : గేట్ పుత్తూరు నందు కామరాజు నగర్ సమీపంలో ఉన్న కళ్యాణ మండపం నందు సేంగుందర్ మక్కల్ సంగం వారి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి మరియు చిల్డ్రన్స్ డే సందర్భంగా గేట్ పుత్తూరు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరవింద్ కన్ను ఆసుపత్రి వారు మరియు వివిధ ఆరోగ్య సమస్యలపై చూడడం జరిగినది ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ వచ్చు పేషెంట్లను క్యూ లైన్ లో ఒకరు తర్వాత ఒకరిని పరీక్షించడం కొరకు క్యూలైన్లను పాటించడం త్రాగునీరుని అందించడం సహాయ సహకారాలు అందించారు ఈ కార్యక్రమంలో జై చంద్ర, శంకర్ స్కౌట్స్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు తదితర వాలంటరీస్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీ బలం-ప్రజాసేవే మా ధర్మం: ఎమ్మెల్యే

- ఘనంగా చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి.ఆర్. రాజన్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తల కోసం రెండు నిమిషాల నిశ్శబ్దం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తనకు ఆత్మీయ మిత్రుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతి అత్యంత బాధాకరమని అన్నారు.ఆయన మృతితో మనసు బరువెక్కింది. అందువల్ల రాబోయే జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను. దయచేసి సహకరించండి అని తెలిపారు.గత వైసిపి పాలనలో చంద్రగిరి నియోజకవర్గాన్ని భూకబ్జాలు, అరాచకాలు, దౌర్జన్యాలతో నిండిపోయేలా చేశారని నాని విమర్శించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు రఘునాథ రెడ్డి చేసిన అకృత్యాలు ప్రజలకు తెలిసిన విషయమేనని తెలిపారు.గింజలు చల్లి పక్షులను పట్టినట్టుగా వైసిపి డబ్బులు, బహుమతులు చూపి ప్రజలను మోసం చేయాలని చూశారు. కానీ చంద్రగిరి ప్రజలు తెలివైనవారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోరుకుని టిడిపినే గెలిపించారని అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తన సొంత పనుల కోసం ఒక్కసారి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా మంత్రి నారా లోకేష్‌లను కలవలేదని నాని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలపైనే వారిని కలిశాను. ప్రజాసేవే నా మొదటి బాధ్యత అని అన్నారు.తాను కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన వాడినని చెప్పారు.కార్యకర్తల కష్టాలు నాకు బాగా తెలుసు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.మండల నుండి బూత్ స్థాయి వరకు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులను పార్టీ ఆశయాలు, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూడా కార్యకర్తలే నాయకులను నిర్ణయిస్తారని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా సమన్వయం చేస్తానని అన్నారు. వారంలో ఐదు రోజులు టిడిపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవం పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని, ఇది కేవలం ఆచారపరమైన కార్యక్రమం మాత్రమే కాకుండా టిడిపి సంస్థాగత బలం పెరుగుతున్న సంకేతమని ఎమ్మెల్యే నాని అభిప్రాయపడ్డారు. అన్ని నాయకులు తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ఈ వేడుకల ఫోటోలు, వీడియోలు షేర్ చేయాలని సూచించారు.కార్యక్రమానంతరం ఎమ్మెల్యే నాని ప్రత్యేక విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ వేడుకలో క్లస్టర్ ఇంచార్జులు, కో-ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల ధర్నా

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై పలువురు విద్యార్థులు ఆందోళనకు దిగారు.పరీక్ష ఫీజు చెల్లింపు గడువు శుక్రవారం ముగియడంతో దీనిపై సంబంధిత ప్రిన్సిపాల్ వైఖరి భిన్నంగా ఉన్న నేపద్యాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెయిన్ గేటు ఎదుట భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు,ఫైనల్ సంవత్సర విద్యార్థులు దాదాపు 70 మంది పరీక్షలు వ్రాయడానికి ఫీజులు చెల్లించాల్సి ఉందన్నారు.అయితే విద్యార్థులకు తగిన సమాచారం లేకపోవడంతో ఇందులో సగం మంది ఫీజులు చెల్లించలేదన్నారు.పైగా ఫీజులు చెల్లింపుకు గడువు యూనివర్సిటీ ఒక వారం ఇచ్చిన నోటీసు బోర్డులో సమాచారమే లేదని ఆయన ఆరోపించారు.దీంతో పరీక్ష ఫీజు గడువు శుక్రవారంతో ముగుస్తుండడంతో సమాచారం తెలుసుకున్న విద్యార్థులు ఆందోళనకు గురయ్యారన్నారు.పైగా ఫీజులు చెల్లించడానికి కార్యాలయానికి వెళ్లిన ప్రిన్సిపాల్ లేకపోవడంతో సిబ్బంది వద్ద చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ నేపథ్యంలో ఆందోళనకు గురైన విద్యార్థులు ధర్నాకు దిగారు అన్నారు.విద్యార్థులు ధర్నా చేస్తున్నట్టు సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రామస్వామి తమ సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.విద్యార్థులు ఆందోళన విరమించాలని సర్ది చెప్పిన ససేమిర అనడంతో ఎస్సై రామస్వామి డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులతో ఈ వివాదంపై చర్చించారు.తదనంతరం ఎస్ఐ రామస్వామి పరీక్ష ఫీజులు చెల్లింపు విషయంపై ఆర్జెడితో మొబైల్ ఫోన్ ద్వారా మాట్లాడి విద్యార్థుల ఆందోళన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ సుజాతతో మొబైల్ ఫోన్లో ఇక్కడ చోటు చేసుకున్న సంఘటనను వివరించడంతోపాటు పరీక్ష ఫీజు వివాదాన్ని పరిష్కరించాలని కోరారు.అయితే దీనిపై ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ నిబంధన మేరకు విద్యార్థుల హాజరు శాతం 50 శాతం ఉంటేనే పరీక్ష ఫీజులు చెల్లింపుకు అవకాశం ఉంటుంది తప్ప,జీరో శాతం హాజరు ఉండే విద్యార్థుల నుంచి ఫర్స్ ఫీజు తీసుకోలేమని స్పష్టం చేసినట్టు సమాచారం.కానీ 50 శాతం హాజరు ఉన్న విద్యార్థులు అందరితో పరీక్ష ఫీజు సొమ్ము తీసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలని ఇంచార్జి ప్రిన్సిపాల్ అరవిందుకు ప్రిన్సిపాల్ సుజాత సూచించారు.అయితే జీరో శాతం హాజరు ఉన్న విద్యార్థుల నుంచి కూడా పరీక్ష ఫీజు తీసుకోవాలని విద్యార్థి సంఘం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు అరుణాచలం,డిగ్రీ కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజా దర్బార్

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. వచ్చిన అర్జీలను ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన పి4 ద్వారా ఆన్లైన్ ప్రక్రియను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు తెలియజేసిన సమస్యలను నూతనంగా పి4 ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంద ని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అర్జీదారూని వారంలోపు సమస్య పరిష్కారం పై తెలియజేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ శాఖలో ఎక్కువగా సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఎలక్ట్రికల్ ఈఈ నరేందర్ రెడ్డి ,నాయకులు భాస్కర్ రెడ్డి ,పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య ,పెంచలయ్య, సునీల్, తదితరులు పాల్గొన్నారు .

ముక్కంటి అన్నదానానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ సి.నచంద్రప్ప, కల్యాణి దంపతులు రూ.50వేలు విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియ చేసి... ప్రత్యేక దర్శనఏర్పాట్లుచేశారు. అదేవిధంగాస్వామి అమ్మవార్లజ్ఞాపిక,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేటి బాలలే రేపటి పౌరులు

-న్యాయమూర్తి బేబీరాణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నేటి బాలలే రేపటి పౌరులని శ్రీకాళహస్తి న్యాయస్థానం సీనియరు సివిల్ జడ్జి బేబీ రాణి అన్నారు. భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బాబు అగ్రహారం పురపాలక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు న్యాయమూర్తి బేబీరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బేబీరాణి మాట్లాడుతూ... జవహర్ లాల్ నెహ్రూను పిల్లలంతా ఎంతో ప్రేమతో చాచా నెహ్రూ అని పిలుచుకునే వారన్నారు. నెహ్రూకు పిల్లలంటే మహాఇష్టం అన్నారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చాచా నెహ్రూ అనేవారన్నారు. రేపటి దేశ పురోగతికి నేటి బాలలే పాటుపడతారని ఆయన బలంగా నమ్మారన్నారు. అనంతరం బాలల చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. పిల్లలకు న్యాయపరమైన సలహాలు ఉచితంగా ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 15100 నంబరును సంప్రదించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలయ్య, ఉపాధ్యాయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ డీసీటివోల బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం పానగల్లు రోడ్డు వద్ద గోకులం గ్రాండ్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాణిజ్య పన్నుల శాఖ (జీఎస్టీ) కార్యాలయంలో శుక్రవారం ఆ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లుగా గునిశెట్టి మురళీకృష్ణ, లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రేణిగుంట, తిరుపతి, శ్రీకాళహస్తికి చెందిన డిస్టిక్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. రేణిగుంటకు చెందిన మురళీకృష్ణ తొలి ప్రయత్నం లోనే గ్రూప్- 2 లో అర్హత సాధించి... వాణిజ్య పనుల శాఖలో ఏసీటీవోగా ఉద్యోగం సాధించారు. కర్నూలు, అనంతపురం ప్రాంతాలలో పనిచేశారు. అక్కడినుంచి పదోన్నతి పొంది డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా శ్రీకాళహస్తి సర్కిల్ లో బాధ్యతలు చేపట్టారు.

గుంతలు పూడ్చిన పోలీసులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వర్ష ప్రభావంతో తడ శ్రీ కాళహస్తి రహదారి యందు ఏర్పడిన గుంతలను ఎస్సై హరిప్రసాద్ శుక్రవారం పోలీసులు తమ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో రోడ్డు బాగా గుంతలు ఏర్పడ్డాయి. ప్రమాదాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రోడ్లు బాగా దెబ్బతినడంతో ప్రతిరోజు ఎక్కడో ఒక్క చోట ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ఎక్కువ శాతం గ్రామీణ ప్రజలు వ్యవసాయ ఆధారంతో జీవిస్తారు, పనిముట్లు కొనుగోలు కోసం ఉరుకు పరుగుల జీవితంతో ప్రయాణాలు కొనసాగిస్తుంటారు.అతివేగంగా వాహనాలు నడిపినప్పుడు అలాగే.. సరైన రోడ్లు లేక వాహనాలు అదుపుతప్పినప్పుడు అత్యధికంగా ప్రమదాలు చోటుచేసుకుంటాయి. ప్రమాదాల నివారించడానికి ఈ చర్యలు చేపడుతున్నామంటూ వివరించారు.దీనిపై ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు

విజయవంతంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని చారల పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రేణుక .. పూజా కార్యక్రమంతో ప్రారంభించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లలు అనేక రకాల ఉపన్యాసాలు మరియు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఆటల పోటీలు నిర్వహించి.. ఆటల పోటీలలో గెలుపొందిన 150 మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి ఐదు వేల రూపాయలు విలువచేసే బహుమతులను(మెడల్స్) పిల్లలకు ఇవ్వడం జరిగింది.. తర్వాత పిల్లలకు చాక్లెట్లు పంచడం జరిగింది. ఈ విధంగా ఈ కార్యక్రమము విజయవంతం చేయడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ చంద్రగిరి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులుగా బాలకృష్ణమూర్తి, ఈశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ చంద్రగిరి మండలం, తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులుగా బాలకృష్ణ మూర్తి, ఈశ్వర్ రెడ్డి లు అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. తిరుపతి రూరల్ మండలంలోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది. కమిటీల ప్రమాణస్వీ కారోత్సవానికి ముఖ్యఅతిథిలుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీలో ఇటీవల కాలంలో మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతి చాలా బాధాకరం నాకు అత్యంత ఆప్తమిత్రుడు ఆయన మృతికి సంతాపంగా రాబోవు నా జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటానని దయచేసి అందరూ సహకరిం చాలని నాని కోరారు. తెలుగుదేశం పార్టీకి బలం బలగం కార్యకర్తలేనని యువత తెలుగుదేశం పార్టీకి మూలస్థంభం లాంటి వారని నాని కార్యకర్తలను కొనియాడారు. తమపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా పదవి ఇచ్చిన పార్టీకి, ఎమ్మెల్యే పులివర్తి నానికి బాలకృష్ణ మూర్తి, ఈశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో చేసి చూపిస్తామని వారు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తూ పార్టీ మరియు ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు మా వంతు కర్తవ్యాన్ని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని మండల, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ ల చేత ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రమాణస్వీకారం చేయించారు. తెలుగుదేశంపార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు మృతి చెందిన వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పార్టీలోని సీనియర్ నాయకులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పసందైన విందు భోజనాలు ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మండల పరిషత్తుకు చేరుకున్న ఈ-ఆటో వాహనాలు

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు మండల పరిషత్ కార్యాలయానికి రెండు ఈఆటో వాహనాలు చేరుకున్నాయి.జిల్లా ఉన్నతాధికారులు ప్రస్తుతానికి రెండు ఈఆటో వాహనాలను మండలానికి కేటాయించారు.ఈ నేపథ్యంలో శుక్రవారం సంబంధిత ఏజెన్సీ ఈఆటో వాహనాలను మండల పరిషత్ అధికారులకు అప్పగించారు.ఒక్కో ఈఆటో వాహనం విలువ దాదాపు 3 లక్షల రూపాయలు ఉంటుందని ఏజెన్సీ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ వాహనంలో హైడ్రాలిక్ సిస్టం కూడా ఉంటుందన్నారు.ఇది పూర్తిగా బ్యాటరీతో నడిచే వాహనం అన్నారు.వాహనం బాడీ కూడా అల్యూమినియంతో తయారు చేయబడిందన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు సంబంధిత అంబాసిడర్లు సేకరిస్తున్న చెత్తను ఈఆటో ద్వారా బృందావనానికి తరలిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధాన్ని మెరుగు పరచడానికి ప్రభుత్వం ఈఆటో వాహనాలను పంచాయతీలకు కేటాయిస్తోంది.కాగా ఈ రెండు ఈఆటోలను ఒకటి సిరణంబాదూరుకు, రెండో వాహనాన్ని మల్లవారిపాలెం తూర్పు పంచాయతీకి కేటాయిస్తామని మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు చెప్పారు.

ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ నిర్వహించిన..

మెగా ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రపంచ మధుమేహ దినోత్సవం 2025 ను పురస్కరించుకుని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, వినాయకసాగర్ వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీశ్రీనివాస సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి వినాయకసాగర్ పార్క్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉచిత మధుమేహ పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది.మొత్తం 250మంది లబ్ధిదారులు ఈ శిబిరంలో పాల్గొని మధుమేహానికి సంబంధించిన పలు ముఖ్య పరీక్షలు, వైద్య సంప్రదింపులు పొందారు.శిబిరంలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, హెచ్‌బిఏ1సి,కంప్లీట్ బ్లడ్ కౌంట్,సీరం క్రియాటినిన్, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలను నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా నిర్వహించారు.అదనంగా ఎండోక్రైనాలజిస్ట్ ద్వారా ప్రత్యేక వైద్య సలహాలు అందించారు.డా. బి.లిఖిత రెడ్డి మాట్లాడుతూ మధుమేహం కేవలం నియంత్రించదగినదే కాదు, సరైన ఆహారం, జీవనశైలి మార్పులు, నిపుణుల పర్యవేక్షణ, క్రమం తప్పని పరీక్షలతో రివర్స్ చేయగలగడం సాధ్యమే అని తెలిపారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించడం, హెచ్ బీఏ1సి స్థాయిలను మెరుగుపరచడం,బరువును నియంత్రించడం,హార్మోన్ అసమతుల్యతలను ముందుగానే గుర్తించడం ద్వారా సంక్లిష్టతలను నివారించవచ్చని వివరించారు.డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ ఎండోక్రైనాలజీ సూపర్ స్పెషాలిటీ సేవలు సాధారణంగా అందరికీ అందుబాటులో ఉండవని, కానీ ఆస్టర్ నారాయణాద్రిలో నైపుణ్యం కలిగిన ఎండోక్రైనాలజిస్ట్ అందుబాటులో ఉండటం తిరుపతి,రాయలసీమ ప్రజలకు గొప్ప ప్రయోజనమని తెలిపారు. మధుమేహం, థైరాయిడ్, హార్మోన్ అసమతుల్యతలు, పిత్తగ్రంథి వ్యాధులు వంటి అన్ని ఎండోక్రైన్ సంబంధిత సమస్యలకు సమగ్ర నిర్ధారణ, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, నిత్య నడకలు, ఆరోగ్యకర ఆహారం, క్రమం తప్పని పరీక్షలతో మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని సూచించారు.ఇలాంటి ఆరోగ్య శిబిరాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం రాజు,చంద్ర,వి.శాంతి నాదర్‌పి.రామసుబ్బా రెడ్డి ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి ఆరోగ్య సేవా కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు.ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ 250 మందికి ఉచితంగా పరీక్షలు,వైద్య సంప్రదింపులు అందించడం తమకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో కూడా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి శిబిరాలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు.

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

- పఠనాసక్తి పెంచడం గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం
- చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు

విశాలాంధ్ర-చిత్తూరు: పఠనాసక్తి పెంచడం గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో పాల్గొన్నారు. జాతీయ బాలల దినోత్సవం, గ్రంథాల వారోత్సవాలు సందర్భంగా, కీర్తిశేషులు ప్రధానమంత్రి పండిట్ జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయల్లో పోటీ పరీక్షలకు, చిన్నపిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని అందరూ గ్రంథాలయలను సందర్శించి పుస్తకాలను చదువుకోవాలన్నారు. నేను ఈ స్థాయికి రావడానికి గ్రంథాలయాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారానికి మూడు రోజులు గ్రంథాలయాలకు వెళ్ళి అర్ధ రోజు అక్కడే ఉండి పుస్తకాలను చదువుకునే వాడినని తెలిపారు. నవంబర్ 14 నుండి 20 తేది వరకు దేశవ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 70 శాఖ గ్రంథాలయాల్లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ఎస్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు ఒక గంట అయినా గ్రంథాలయంలో గడపాలని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం నుండి స్థానిక గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రెవెన్యూ డివిజినల్ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మురళీమోహన్‌కు చాంబర్ ఆఫ్ కామర్స్ సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమల డైరెక్టర్ గా నియమితులైన మురళీమోహన్ (చిన్న బాబు)ని, బుధవారం తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గము అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని డైరెక్టర్ మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కెవి చౌదరి, సెక్రటరీ రఘురాం రెడ్డి, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ రాజు, తిరుపతి జిల్లా ఎఫ్ఎంసిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సెక్రటరీ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

డివైడర్‌ను దాటి.. ఆపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి..

ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: చిత్తూరు-పుత్తూరు రోడ్డులో తానా వద్ద ఉన్న హెరిటేజ్ సమీపంలో ఇన్నోవా వాహనం వన్ వే లో అతివేగంగా వస్తూ డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఓ మహిళ సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన మహిళ 190 రామాపురం గుండ్లూరు గ్రామానికి చెందిన మీరమ్మ(50) కాగా రఘు నాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి జిడి నెల్లూరు పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

బ్లూమింగ్ బడ్స్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని బ్లూమింగ్ బడ్స్ పూర్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిల్లలచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఏసీటీవో రాఘవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో చైర్మన్ మనోహర్, పాఠశాల ఇన్‌చార్జ్ గాయత్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల్లో విజ్ఞానాన్ని వెలికి తీసేందుకే క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-గూడూరు: పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు గూడూరు మండల స్థాయిలో కౌన్ బనేగా ఛాంపియన్ క్విజ్ పోటీలు త్వరలో జరుగుతాయని గూడూరు డిప్యూటీ డిఈఓ సనత్ కుమార్ వెల్లడించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్ బనేగా ఛాంపియన్ క్విజ్ పోటీల లోగోను డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఆవిష్కరించారు. డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్ మాట్లాడుతూ పోటీలు గూడూరు మండల స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని, పోటీలు విజయవంతమైతే డివిజన్ స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాంచన, కరస్పాండెంట్లు దశరథరామిరెడ్డి, మౌనిష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-బి.ఎన్.కండ్రిగ: మండలంలో చెక్ పోస్ట్ కూడలి వద్ద శుక్రవారం పోలీసులు 15 కిలోల గంజాయి పట్టుకు న్నారు. దీనికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టుచేశారు. ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేర, డి.ఎస్.పి నరసింహమూర్తి ఉత్తర్వులు మేరకు విధి నిర్వహణలో భాగంగా వివరాలు చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా 15 కిలోల గంజాయి పట్టుబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన నూకరాజు కుమారుడు వి.రాజబాబు (38) ఇతను రైలు మార్గమున సూళ్లూరుపేటలో రైల్వే స్టేషన్‌లో దిగి తిరుపతికి వెళ్లడానికి ఆటోలో బుచ్చి నాయుడు కండ్రిగ మీదుగా వెళ్తుండగా మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వద్ద అనుమాన స్పదంగా తిరుగుతుండగా ఆటో చెక్ చేయగా అందులో గంజాయితో ప్రయాణిస్తున్నాడు. గంజాయి స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇతన్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచామన్నారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తిమ్మయ్య తెలిపారు. ఎస్ఐ సుధీర్ రెడ్డి, పోలీస్ బృందం పాల్గొన్నారు.

డివిజన్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అభినందనలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వాణిజ్య పనుల శాఖ శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రేణుకాకు, డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ కి, లక్ష్మీదేవికి చాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు శుక్రవారం అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి డివిజన్ వాణిజ్య పన్నుల నూతన కార్యాలయం ఏర్పాటైన సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి చౌదరి ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కెవి చౌదరి మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్లో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేయడం వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఉండే వ్యాపారులు ఏదైనా వ్యాపారులకు సంబంధించిన సమస్యలు ఏదైనా ఉంటే డివిజన్ కార్యాలయంలో వెళ్లి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత శ్రీకాళహస్తి డివిజన్లో వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం రావడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ రఘురామిరెడ్డి, తిరుపతి టింబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు జే.వి.కృష్ణయ్య, తిరుపతి స్టీల్ అండ్ సిమెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు హేమచంద్ర రెడ్డి, తిరుపతి జిల్లా ఎఫ్ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేంద్రబాబు, సెక్రటరీ మధుసూదన్ రావు, శ్రీకాళహస్తి క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వరూప్, కాళహస్తి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధు, రేణిగుంట ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాజేంద్రన్, పాండ్యన్ మరియు కాళహస్తి ఎఫ్ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ కార్యవర్గము పాల్గొనడం జరిగినది.

వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా.ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చు కుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్‌లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్‌లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. హైదరాబాద్ తిరుపతి జాతీయ రహదారి లో హైదరాబాద్ మరియు తిరుపతి మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు, తమ వాహనాలను చార్జ్ చేసుకుంటూ విశ్రాంతి తీసుకోవడానికి టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మైదుకూరు (ఎన్‌హెచ్ 40 మార్గంలో), టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మిర్యాలగూడ (ఎన్ హెచ్ 16 మార్గంలో), టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, తిరుపతి హైదరాబాద్ మరియు తిరుపతిని అనుసంధానించే ప్రధాన హైవేల వెంట ఏర్పాటు చేశామన్నారు. ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

మెరుగైన విద్యుత్ అందించాలి: ఇఇ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం సబ్ డివిజన్ పరిధిలోని కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలల నుంచి కార్వేటినగరం లోని హిందూముస్లిం కల్యాణ మండపంలో విద్యుత్ సిబ్బందికి ఇఇ సురేష్ కుమార్ సమీక్షా నిర్వహించరు. ఈ సందర్బంగా ఇఇ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది వారికి కేటాయించిన చోట ఉండి ప్రజలకు మెరుగైన విద్యుత్ అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు రాకుండా లోడ్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదా రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ చంద్రబాబు, ఏఏలు రామ్మూర్తి జయశంకర్ రియాజ్ లైన్ ఇన్స్పెక్టర్లు లైన్మెన్లు జూనియర్ లైన్మెన్లు షిఫ్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.విద్యావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి జ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డా.కె ఎస్ కణ్ణన్, చలపతి, గ్రంథాలయ సిబ్బంది మొహమ్మద్ వాహబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో డిఎస్పి దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: నక్కనపల్లి పంచాయతీ కేంద్రంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్ స్కూలు యాజమాన్యం యొక్క ఆహ్వానం మేరకు వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులతో విద్యనభ్యసిస్తున్న విధానం గురించి చర్చించడం జరిగినది. అనంతరం విద్యార్థుల ప్రతిభను బట్టి వివిధ రకాలైన పోటీలలో గెలుపొందిన వారికి డి.ఎస్.పి చేతుల మీదుగా బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది. మండల తెలుగుదేశం నాయకులు కిషోర్ గౌడ్, పలమనేరు రూరల్ సిఐ పరశురాముడు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎంవీ కండ్రిగలో బాలల దినోత్సవం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యత గూర్చి మాజీ సర్పంచు సోయిండి ఈశ్వర్ రెడ్డి వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఉపాధ్యాయని లతా విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు అందించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బి.వెంకటేష్, నాగమ్మ, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, లత గ్రామస్తులు మునిశంకర్, రమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల సంక్షేమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని టీడీపీ మైనార్టీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి షాకీరాలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.90కోట్లు విడుదల చేస్తూ... ఇమామ్, మౌజన్ కు నెలకు రూ.15వేలు గౌరవ వేతనం చెల్లించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ఆధ్యాత్మిక విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఇమామ్, మౌజిన్ కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

17 నుండి జిల్లాలో ఇంటింటా కుష్టు సర్వే

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఈ నెల 17 నుంచి 30 వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శైలజ తెలిపారు. ఈ సర్వే భాగంగా పారామెడికల్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఆశా వర్కర్లు, మేల్ వాలంటీర్లు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మంపై స్పర్శ లేని మచ్చలు, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని గుర్తించి సమీప పీహెచ్‌సీకి పంపించనున్నారు. వైద్యులు పరీక్షించి తగిన చికిత్స అందిస్తారని అధికారులు చెప్పారు. కుష్టు వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మచ్చలను నిర్లక్ష్యం చేయకుండా పూర్తిగా పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ శైలజ సూచించారు. సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా, డాక్టర్ వెంకట రమణ, ముని సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ టీమ్ సభ్యులు, నోడల్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

కైలాస ధామం పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కైలాసధామం పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం పరిశీలించారు. కైలాస ధామంలో ఇమ్మిగ్రేషన్ సంబంధించి వారితో కలసి పరిశీలించి మాట్లాడారు. వాస్తు ప్రకారం ఇమ్మిగ్రేషన్ పరికరాలను ఏర్పాటు పై ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడిన నాని త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. కైలాస ధామంకు విరాళాలు సేకరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రేటర్ తిరుపతిలో విలీనం వద్దు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: గ్రేటర్ తిరుపతిలో విలీనం మాకొద్దని గాంధీపురం, చిగురువాడ పంచాయతీ సర్పంచ్‌లు లక్ష్మీ శివ, ప్రదీప్ కుమార్ రెడ్డిలు శుక్రవారం ఆయా గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన గ్రామసభల్లో తీర్మానించారు. ఇప్పటికే తిరుపతి రూరల్ మండలంలోని సి.మల్లవరం సర్పంచ్ మొక్కల భారతి, వెంకటపతి నగర్ పంచాయతీ సర్పంచ్ చిన్నియాదవ్ లు విలీనానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయగా శుక్రవారం గాంధీపురం, చిగురువాడ పంచాయతీ సర్పంచ్‌లు లక్ష్మీ శివ, ప్రదీప్ కుమార్ రెడ్డిలు అధ్యక్షతన సమావేశమైన పంచాయతీ బోర్డు సభ్యులు విలీన ప్రక్రియను తిరస్కరిస్తూ తీర్మానం చేశారు. మరో వారం రోజుల్లో ప్రత్యేక గ్రామ సభల ద్వారా మిగతా 31 పంచాయతీల నుంచి కూడా విలీనానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయనున్నట్టు సమాచారం.

నిస్సి పాఠశాలలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని నిస్సి పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గణపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు ఆలస్యానికి చింతిస్తున్నాం

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి నందు బస్సులు ఆలస్యంగా రావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడవలసి వస్తున్నదని, బస్సు రాక గంట అవుతున్నదని ప్రయాణికులు తెలియజేస్తున్నారు. వస్తే ఒకేసారి మూడు నాలుగు బస్సులు వస్తాయని,రాకుంటే ఇదేవిధంగా ఆలస్యం అవుతున్నదని, కుప్పం డిపోకు చెందిన బస్సులను క్రమబద్ధీకరణ చేసి పంపాలని ప్రయాణికులు తెలియజేస్తున్నారు. అదికాక సాయంకాల సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండటం వలన వస్తున్న బస్సులు కిటకిటలాడుతున్నాయని ఈ కారణం చేత సాయంకాల సమయాలలో ఆర్డినరీ బస్సులను ఎక్కువ సార్లు తిప్పాలని సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్‌ని వారు కోరుకుంటున్నారు.

చంద్రగిరిలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి గ్రంథాలయంలో ఘనంగా ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఈ పంచాయతీ చంద్రగిరి శాఖా గ్రంథాలయములో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమములో భాగంగా నెహ్రూ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ వార్డు సభ్యులు కోటీశ్వరరెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేసినారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమములో రాయల్ విక్టరీ పాఠశాల ఉపాధ్యాయురాలు రోహిణి పిల్లలకు చాచా నేహ్రూ గురించి వివరించారు. ఈ కార్యక్రమములో శివశంకరరెడ్డి, రిటైర్డ్ టీచర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయాధికారాణి రెడ్డమ్మ, స్వీపర్ రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-తడ: మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. తడ మండల పరిధిలోని అండగుండాల, తడపల్లిపాలెం ప్రైమరీ పాఠశాలల్లో బాలల దినోత్సవానికి గ్రామ సర్పంచ్ నీలి సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా అండగుండాల ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లం రఘురామయ్య మాట్లాడుతూ దేశ భవితకు బాలలే సారధులు వారదులని నేటి బాలలే రేపటి పౌరులుగా దేశ భవిష్యత్తును నిర్ణయిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్ బాషా, మంజు భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన వడమాలపేట మండలం రామసముద్రం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజకవర్గం నాయకుడు ప్రవీణ్ పూల, నాయకులు ఎస్.కె షబ్బీర్, కృష్ణ ముదిరాజ్, శివ రాయల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల వద్ద సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచ మధుమేహ దినోత్సవం గురించి మధుమేహానికి కారణమయ్యే విషయాలను గురించి చర్చించారు. మధుమేహం రావడానికి అధిక బరువు, ఎక్కువ చక్కెర మరియు కొవ్వు ఉన్న ఆహారపు అలవాట్లు, వంశపారంపర్యం, అధిక మానసిక ఒత్తిడి, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు ప్రధాన కారణాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ, డాక్టర్ పద్మావతి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, వైద్య బృందం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి తన వివాహ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గోసంరక్షణ ట్రస్ట్ కు విరాళం



విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి రూ.1,01,116 తిరుపతి వాస్తవ్యులు వెంకట్ కుమార్, వారి కుటుంబ సభ్యులు అందజేశారు. వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ఏఈవోలు రవీంద్ర బాబు అందజేశారు. ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

నేషనల్ పబ్లిక్ స్కూల్లో చిల్డ్రన్స్ డే

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ సమీపంలోని గంగవరం మండలంలో ఉన్న నేషనల్ పబ్లిక్ స్కూల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని చైర్మన్ సుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి చైర్మన్ సుకుమార్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రమోద్, అకాడమిక్ అడ్వైజర్ కిషోర్,చంద్రమోహన్ తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏర్పేడు మండలం వన్నెరెడ్ల సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వైసీపీ ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు పైమాలగారి కేశవులురెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, సీనియర్ నాయకులు నాదముని రెడ్డి, చీరాల యాదవ్, దొరబాబు, శ్రావణ్ పాల్గొన్నారు. కాగా అమ్మ ఆశ్రమంలో దొరబాబు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.

108 కలశములతో వైష్ణవి మాతకు అభిషేకం

విశాలాంధ్ర-చౌడేపల్లి: పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో కార్తీక శుద్ధ దశమి సందర్భంగా శుక్రవారం అమ్మవారికి 108 కలశములతో అభిషేకము సౌందర్యలహరి, ఖడ్గమాల రుద్రం, పారాయణం జరిగింది. ముఖ్య అతిథులుగా సుధా స్వామి శిష్యురాలైన మాంథత శంకర్ నారాయణ ధర్మపత్ని లక్ష్మీ సరస్వతి విచ్చేశారు .బెంగులూరు, తిరుపతి ,మదనపల్లి, వాయల్పాడు ,సిటిఎం, ధర్మవరం, రామ సముద్రము, పలమనేరు, చిత్తూరు, కుప్పం ,చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, సౌందర్యలహరి నేర్చుకున్న మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి ఇంత కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకరాలు శ్రావణి అమ్మవారిని అభిషేకం అనంతరం రంగురంగు పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాంథత శంకర్ నారాయణ ధర్మపత్ని లక్ష్మీ సరస్వతి విచ్చేశారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

ధరణి ప్రసాద్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాలెం మండలంలో మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ పీ ధరణి ప్రసాద్ కు ఘన సన్మానం జరిగింది. తెలుగుదేశం పార్టీ బంగారుపాలెం మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ పీ ధరణి ప్రసాద్ కు భాగ్యలక్ష్మి కళ్యాణ మండపంలో శుక్రవారం టిడిపి మండల గౌరవ అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్ నాయుడు అధ్యక్షతన, కార్యదర్శి బుస్సా జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని 41 పంచాయితీల నుండి విచ్చేసిన నాయకుల మధ్య శాలువాలు కప్పి, పూలమాలలు వేసి స్వీట్స్ తినిపించి సన్మానించారు. ఈ సందర్భంగా ధరణి ప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని 41 పంచాయితీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని ఏ సమయంలోనైనా పరిష్కరించడానికి తన వంతు శాయ శక్తుల పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి బుస్సా జనార్దన్ గౌడ్,జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, తగ్గువారి పల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు, రియల్ ఎస్టేట్ సూరి నాయుడు, మాధవ నాయుడు, కొండేటి శివ, జాకీర్, కేశవులు, మొగిలి మంజునాథ్, టేకు మంద ఎగిడి భాస్కర్,మణి, నలగాంపల్లి రామభద్ర నాయుడు, భాను ప్రకాష్, సర్పంచ్ షీభాస్వామిదాస్, ఎంపీటీసీ విజయ్, మాజీ ఎంపిటిసి గిరి, బుస్సా నాగరాజుగౌడ్, శివ, వెంకటేష్, తుంబ కుప్పం శాంతమూర్తి, రమేష్, గిరి, చిన్న, బాపూజీ, మండల జనసేన పార్టీ ఇన్చార్జ్ బాలు, కూటమి పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కొట్టే సాయి ప్రసాద్‌ని కలిసిన గుండు మనోజ్

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ని ఆయన చాంబర్ వద్ద ప్రముఖ న్యాయవాది గుండు మనోజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో పలు విషయాలు చర్చించారు.

వరసిద్ధి వినాయక స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 28 రోజులకు రాబడిన ఆదాయం - 1,76,77,666/- రూపాయల బంగారు 53 గ్రాములు వెండి 790 గ్రాములు గో సంరక్షణ హుండీద్వారా 15,103 రూపాయలు నిత్య అన్నదానం హుండీ ద్వారా 21,673 రూపాయలుఫారిన్ కరెన్సు యు.ఎస్.ఎ :1357 డాలర్స్, యూఏఈ 140 ధరమ్స్, కెనడా ఐదు డాలర్, ఈయుఆర్ఓ 15 ఈఆర్ఓ, ఆస్ట్రేలియా 235 డాలర్స్, ఇంగ్లాండ్ 35 పౌండ్స్ ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు డి.ఈ.ఓ సాగర్ బాబు, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, ధనంజయ, సిఆఫీఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ తదితరులు పాల్గొన్నారు.

బుస్సా జనార్ధన్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలగాంపల్లి బుస్సా జనార్దన్ గౌడ్ కు మండల టిడిపి సోషల్ మీడియా అధ్యక్షులు టేకుమంద మణి యూత్ ఆధ్వర్యంలో, జనార్ధన్ గౌడ్ కు శాలువాలు కప్పి పూలమాల వేసి మండల కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో ఉంటూ మండలంలో పార్టీకి యువతకు అండదండగా నిలుస్తూ బీసీలకు అండదండగా ఉంటానని భరోసా కల్పిస్తున్న జనార్ధన్ అన్న మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని ఆ కలియుగ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే అమర్‌కు అంగన్వాడి వర్కర్లు ధన్యవాదాలు

విశాలాంధ్ర-పలమనేరు: ప్రభుత్వం మినీ అంగన్ వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా ప్రమోట్ చేయ డాన్ని అభినందిస్తూ పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు మరియు బైరెడ్డిపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు శుక్ర వారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులకు మొత్తం 92 కేంద్రాలు ఉండగా అన్నింటిని మెయిన్ అంగన్ వాడి కేంద్రాలుగా మార్చడంతో తమకు రూ. 7 వేల గౌరవ వేతనం నుంచి రూ. 11.500 వేలకు పెరిగిందని ఇది చాలా సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల నిర్వాహకులకు ఆయన ప్రభుత్వ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు ఉమారాణి, అరుణశ్రీ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు జ్యోతి, శాంతి, సూపర్వైజర్లు మధులత మధులత గీతమ్మ, లత, నజ్మ, సునీత, కల్పన, స్వర్ణ లత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకి రూ.3 లక్షలు విరాళం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలం కీలగరం పంచాయితీ నందు గల తాస ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్-3 వారు ఫౌండేషన్ స్కూల్ కీలగరం మరియు అంగన్వాడీ కేంద్రం నందు రూ.3 లక్షల విలువైన అభివృద్ధి పనులు దాతృత్వం లో చేయించడం జరిగింది, వీటితో పాఠశాల రూపురేఖలు మారి పాఠశాల మరింత అందంగా పిల్లలని ఆకర్షించే విధంగా రూపుదిద్దుకోవడం జరిగిందని ఎండి అర్షద్ హుస్సేన్, ప్లాంట్ మేనేజర్ మురగేష్ మరియు తాస సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జనార్ధన్ రాజు సిడిపిఓ సౌభాగ్య, సర్పంచ్ షణ్ముగం ఎస్ ఎం సి చైర్మన్ చెల్ల దొర్రై, అంగన్వాడీ సూపర్వైజర్ బేబీ, ప్రధానోపాధ్యాయులు హేమావతి మరియు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

18న తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరిలో ఏఐటీయూసీ వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు ఇంటి యందు సిపిఐ టౌన్ సెక్రటరీ దక్కిలి శివ అధ్యక్షతన వెంకటగిరి నియోజకవర్గ సమితి సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నం పెంచలయ్య పాల్గొని సిపిఐ శత జయంతి ఆవిర్భావ దినోత్సవం గురించి మరియు భవిష్యత్తు కార్యాచరణ అజెండాను ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27 28 తేదీల్లో సిపిఐ నియోజకవర్గస్థాయిలో వెంకటగిరి బాలాయపల్లి మండలాల్లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కచేపల్లి అంకయ్య వీధి వ్యాపారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం మునేంద్ర ఏ ఐ వై ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏ సాయి కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రంథాలయంలో పుత్తూరు నందు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ చిత్రపటానికి పూలమాల వేసి లంకృత పూజ కార్యక్రమం నిర్వహించడం జవహర్లాల్ నెహ్రూ విశేషాలకు గురించి పిల్లలకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు పాఠకులకు చాక్లెట్ పంచి జవహర్లాల్ నెహ్రూ స్మరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పుస్తకాలు పాటలతో ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరించుకోవాలని అన్నారు విద్యార్థులు గ్రంథాలయంలో సభ్యులుగా పాఠాలకు ప్రజలు కార్యక్రమంలో పాల్గొని గ్రంథాలయ అధికారి కె.మీనాకుమారి మరియు సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి పెద్దరాజా వివివిఆర్‌కే యాచేంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పెద్దరాజా చివరి పట్టాభిషేకం రాజైన మాజీ ఎమ్మెల్యే వివివిఆర్‌కె యాచేంద్ర నూట ఒకటవ జన్మదిన వేడుకలను ఆయన మనవడు సర్వజ్ఞ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మొదట వెంకటగిరి రాజా పాలెస్ నుండి రాజా గారి అభిమానులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో కైవల్యానది వంతెన బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన స్టాచ్యూ వద్దకు నడిచి వెళ్లి అక్కడ ఆయన విగ్రహాలకు భారీ గజమాలను సమర్పించి నివాళు లర్పించారు ఆయన తోపాటు వెంకటగిరి పట్టణంలోని ప్రముఖులు రాజకీయ నాయకులు ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన విగ్రహం వద్ద క్రాస్ రోడ్ సెంటర్లో పాలకేంద్రం సెంటర్ వద్ద అభిమానుల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వరదయ్యపాలెంలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: బాలల దినోత్సవం సందర్భంగా అంబూరు మండల పరిషత్ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష పాడ్ లు, పెన్నులు, పెన్సిల్‌లు, కంబాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, దుర్గారావు, కె.శ్రీనివాసు రావు, ఉదయ్ రేఖ వాలంటరీ వర్షల తదితరులు పాల్గొన్నారు.

అమర రాజకు 13 గోల్డ్ అవార్డులు

విశాలాంధ్ర-రేణిగుంట: తైవాన్ లోని తైపీ నగరంలో జరిగిన 50వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ కన్వెన్షన్ (ఐసీక్యూసీసీ 2025) లో అమర రాజా గ్రూప్ మరోసారి అసాధారణ విజయం సాధించింది. 14 దేశాల నుండి పాల్గొన్న 884 బృందాల పోటీలో, అమర రాజా తరపున పాల్గొన్న 13 బృందాలన్నీ గోల్డ్ అవార్డులను సాధించాయి. ఈ విశేష విజయం సంస్థ యొక్క ప్రపంచ-స్థాయి నాణ్యతా ప్రమాణాలు మరియు నిరంతర మెరుగుదల పట్ల నిబద్ధతను మళ్ళీ నిరూపిస్తుంది. ఐసీక్యూసీసీ వేదిక ప్రపంచవ్యాప్తంగా నాణ్యతా పద్ధతులు, సమస్య పరిష్కార విధానాలు, బృంద ప్రాతిపదికన ఆవిష్కరణల ప్రదర్శనకు అత్యుత్తమ వేదికగా గుర్తింపు పొందింది. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ నరసింహులు నాయుడు మాట్లాడుతూ అమర రాజాలో నాణ్యత అనేది ప్రతి చర్యకు మార్గదర్శకమైన ప్రాథమిక దృక్పథం. ఈ 13 గోల్డ్ అవార్డులు, సంస్థలోని ప్రతి స్థాయి వరకు నాణ్యతా సంస్కృతిని వ్యాప్తి చేయాలనే అమర రాజా యొక్క అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. ఈ అవార్డ్స్ గెలుచుకున్న అన్ని బృందాలకు అమర రాజా చైర్మన్ గల్లా జయదేవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రేటర్ తిరుపతిలో విలీనం వద్దు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: గ్రేటర్ తిరుపతిలో విలీనం మాకొద్దని గాంధీపురం, చిగురు వాడ పంచాయతీ సర్పంచ్ లు లక్ష్మీ శివ, ప్రదీప్ కుమార్ రెడ్డిలు శుక్రవారం ఆయా గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన గ్రామసభల్లో తీర్మానించారు. ఇప్పటికే తిరుపతి రూరల్ మండలంలోని సి.మల్లవరం సర్పంచ్ మొక్కల భారతి, వెంకటపతి నగర్ పంచాయతీ సర్పంచ్ చిన్నియాదవ్ లు విలీనానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయగా శుక్రవారం గాంధీపురం,చిగురువాడ పంచాయతీ సర్పంచ్ లు లక్ష్మీ శివ, ప్రదీప్ కుమార్ రెడ్డిలు అధ్యక్షతన సమావేశమైన పంచాయతీ బోర్డు సభ్యులు విలీన ప్రక్రియను తిరస్కరిస్తూ తీర్మానం చేశారు. మరో వారం రోజుల్లో ప్రత్యేక గ్రామ సభల ద్వారా మిగతా 31పంచాయతీల నుంచి కూడా విలీనానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయనున్నట్లు సమాచారం.

వినాయక స్వామి సేవలో రాష్ట్ర డిప్యూటీ సీఎం ఓఎస్‌డి

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం, శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఓఎస్డి మధుసూదన్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఐరాల ఎంపీడీవో, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

జాతీయ షూటింగ్‌బాల్ ఛాంపియన్‌షిప్-2025లో విశ్వం హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలోని విశ్వం హైస్కూల్,జీవకోన విద్యార్థి జి. దివ్య తేజ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్‌బాల్ ఛాంపియన్‌షిప్ –2025లో అద్భుత ప్రతిభ కనబరిచి రెండో స్థానం సాధించిన విషయం పాఠశాల యాజమాన్యం గర్వంగా ప్రకటించింది. రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహిస్తూ, అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శన, క్రమశిక్షణతో దివ్య తేజ పోటీలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఈ విజయంతో పాటు, విశ్వం స్కూల్ విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం పట్ల తీసుకుంటున్న కృషికి ఇది మరో నిదర్శనం. విశ్వంలో విద్యార్థులు అకడమిక్‌గా మాత్రమే కాకుండా ం క్రీడలు, నాయకత్వ నైపుణ్యాలు, శారీరక దృఢత, విలువల విద్య వంటి వివిధ రంగాల్లో సమతుల అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టబడుతుంది. సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అద్భుత ఫలితాలు ఇవ్వడంతో పాటు, క్రీడా రంగంలో కూడా జాతీయ స్థాయి విజయాలు సాధించడం విశ్వం స్కూల్ విద్యార్థుల అభివృద్ధికు మరో బలం. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి ప్రశంసా పత్రం అందచేసి దివ్య తేజను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కృషి మరియు పట్టుదలకు ప్రశంసలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రెండో రోజు అలరించిన 'నృత్యవాహిని' నృత్యాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఇంటర్నేషనల్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ డాన్స్ ఫెస్టివల్ 'నృత్యవాహిని' రెండో రోజు కూడా వైభవంగా కొనసాగింది. శుక్రవారం థాయిలాండ్ బృందం ప్రత్యేకంగా ట్రెడిషనల్ షార్మ్ ఖోన్ డాన్స్ తో ప్రేక్షకులను అలరించిందని వీసీ ఆచార్య ఉమ తెలిపారు. అలాగే గర్బా నృత్యం (గుజరాత్ ప్రజా నృత్యం) పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వ హించగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేర్చుకున్నారు. మహారాష్ట్ర ఆధారిత చిన్న స్కూల్ ఆఫ్ పర్ఫామెన్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'ఇంటర్‌కల్చరల్ డాన్స్ డైలాగ్' ప్యానెల్ చర్చను కూడా ఏర్పాటు చేసినట్లు వీసీ ఉమ చెప్పారు. ఫెస్టివల్ రెండో రోజు బహుళదేశాలనృత్యసాంప్రదాయాలు ఒకే వేదికపై మనోహరంగా ప్రతిబింబించాయి.

బంగారు తిరుచ్చిపై సిరుల తల్లి అభయం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు సిరుల తల్లి, శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. అమ్మవారిని శు క్రవారంలో భాగంగా వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవర్లను వేంచేపుగా ఉద్యానవనానికి తీసుకెళ్లి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి బంగారు తిరుచ్చి పై కొలువు దీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగినది.ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపిడివో నాగార్జున రెడ్డి,ఎంపీపీ మొగసాల రెడ్డప్ప జడ్పిటిసి కేశవులు పాల్గొని మండల సమస్యల పై ప్రసంగించడం జరిగినది.ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎంపీటీసీ,సర్పంచులు పాల్గొని పంచాయతీల సమస్యలు వాటికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేయడం జరిగినది. ప్రత్యేకించి విద్యుత్ శాఖ నుండి ఎక్కువ వరకు మండలం నుండి సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని ఎంపీపీ మొగసాల రెడ్డప్ప వివరణ కోరగా మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ సర్ది చెప్పడం జరిగినది.అనేక పంచాయతీలలో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడం జరిగిందని మరమ్మత్తులు చేయడంలో సంబంధిత శాఖ వారు అలసత్వం వహిస్తున్నారని, ఉదయం పూట కూడా మండల కేంద్రంలోని కరెంటు స్తంభాలలో లైట్లు వెలుగుతూ ఉంటాయని ఎన్నిసార్లు సంబంధిత శాఖ వారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ప్రతి చోటా మామూళ్లకు ఎగబడతారే తప్ప వీధులపై చొరవ చూపడం లేదని మండలానికి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్య శాఖ ద్వారా డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్యాలినీలు హాజరవగా, బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో గర్భిణీలకు కాన్పులు తక్కువ జరుగుతున్నాయని, కాన్పుకు వచ్చిన వారిని ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారని,ప్రైవేటు ఆసుపత్రి వారు తమ ఆరోగ్య శాఖ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లకు డబ్బు ఆశ చూపి ఈ విధంగా వారిని తీసుకెళ్లి కాన్పులు చేయిస్తున్నారని, ఇది సబబు కాదని ఇలాంటివి ఇంకోసారి జరక్కుండా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. మండ లానికి హౌసింగ్ ద్వారా రెండు వేల ఇళ్లు శాంక్షన్ అవుతున్నాయని, సంబంధిత హౌసింగ్ ఏవి తెలియజేయగా వాటి మీద వెంటనే కార్యాచరణ చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. విద్యాశాఖ ద్వారా ఎంఈఓ సుబ్రహ్మణ్యం హాజరుకాగా డీఎస్సీ ద్వారా వచ్చినటువంటి ఉపాధ్యాయులు మండలానికి సరిపోలేదని డిప్యుటేషన్ పై పంపించే ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. మండలానికి చెందినటువంటి కమ్మనపల్లి ప్లస్టు మోడల్ స్కూల్ నందు అనేక సంవత్సరాల నుండి కెమిస్ట్రీ లెక్చరర్ లేని కారణంగా విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని తెలియజేయడం జరిగినది. ప్లస్ టు మోడల్ స్కూల్ తమ మండల పరిధిలోని అధికారులకు సంబంధించినది కాదని దీనిపై జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ తెలియజేశారు. పశు సంవర్ధక శాఖ నుండి డాక్టర్ వెంకట సాయి హాజరు కాగా, పాడి పశువులను పెంచుతున్నటువంటి మండల రైతుల నుండి ఎక్కువగా ఫిర్యాదులు అల్లుతున్నాయని,మండలంలో ఎక్కడ కూడా ప్రభుత్వానికి సంబంధించినటువంటి అధికారులు కనిపించడం లేదని,ప్రైవేటుగా ఉన్న వారే పశువులకు వచ్చేటువంటి వ్యాధులను పర్యవేక్షిస్తున్నారని,ప్రభుత్వ శాఖపై రైతులు ఆధారపడకపోవడానికి ప్రధాన కారణం వారి యొక్క అశ్రద్ధ అని పశువుల డాక్టర్ కూడా దీనిపై శ్రద్ధ వహించాలని మండల ఎంపిపి మొగసాల రెడ్డప్ప తెలియజేశారు. ఇరిగేషన్ శాఖ వారు, ఆర్డబ్ల్యూఎస్ వారు విధిగా పాల్గొని వారి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగినది.

వాహన యజమానులు అప్రమత్తంగా ఉండాలి

- రవాణా శాఖ జిల్లా అధికారి మురళీమోహన్ హెచ్చరిక

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: దేశవ్యాప్తంగా జరుగుతున్న సంఘవి ద్రోహక, ఉగ్రవాద కార్యకలాపాల్లో గుర్తు తెలియని వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాహన యజమా నులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచించారు. వాహనాలు అమ్మిన తర్వాత కూడా రవాణా శాఖ రికార్డుల్లో పాత యజమా నుల పేర్లు ఉండిపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా పాత కార్లు, ఇతర వాహనాలు దుర్వినియోగానికి గురవు తున్న సంఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ రికార్డుల్లో పేరు ఎవరిదైతే ఉందో బాధ్యత కూడా వారిదేనని స్పష్టం చేశారు. అందువల్ల వాహనాలు అమ్మిన వారు సంబంధిత ఆర్టీవో కార్యాల యాలను సంప్రదించి యజమాన్య బదిలీ పూర్తైందో లేదో నిర్ధారించు కోవాలని సూచించారు. ఇంకా బదిలీ కాలేని వాహనాలైతే వెంటనే రిజిస్ట్రేషన్ మార్పు చేయించుకోవాలని కోరారు. చిరకాలంగా ఒకేచోట నిలిపి ఉన్న అనుమానాస్పద వాహనాల సమాచారాన్ని అధికారులు వెంటనే తెలియజేయాలన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే నేర చర్యలకు అడ్డుకట్ట వేయవచ్చని రవాణా శాఖ జిల్లా అధికారి మురళీమోహన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.